నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
బుధవారం | 10 ఏప్రిల్ 2024 పేజీలు 16


వేదపండితుల ఆశీర్వదం తీసుకుంటున్న కలెక్టర్

మనిషి జీవితంలో ఎదురయ్యే కష్టాలు, సుఖాలు

## ఆనందాలు, బాధలన్నింటికి ఉగాది పచ్చడి ప్రతీక

**కర్నూలు జిల్లా కలెక్టర్ జి.సృజన**

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ఉగాది పండుగ రోజున తీపి, పులుపు, చేదు, వగరు, ఉప్పు, కారంతో తయారు చేసిన ఉగాది పచ్చడిలాగే మనిషి జీవితంలో ఎదురయ్యే కష్టాలు, సుఖాలు, ఆనందాలు, బాధలన్నింటికి ఉగాది పచ్చడి ప్రతీక అని జిల్లా కలెక్టర్ జి.సృజన తెలిపారు. మంగళవారం మిగతా 2లో

# ఇల కైలాసం... ఉగాది వైభోగం

# కన్నుల పండువగా స్వామి అమ్మవార్ల రథోత్సవం

- పోటెత్తిన కన్నడీగులు...
- మార్మోగిన ఓంకార నాదం
- రమావాణీ సేవిత రాజరాజేశ్వరిగా అమ్మవారు దర్శనం
- నేటి పూర్ణాహుతితో ముగియనున్న ఉగాది ఉత్సవాలు

**శ్రీశైలం, మేజర్ న్యూస్:** ఇల కైలాసం శ్రీగిరిలో ఓంకార నాదం మార్మోగింది. మల్లన్న వైభవాన్ని చూసి భక్తులు పరవశించిపోగా శ్రీభ్రమరాంబాదేవి రమావాణి సేవిత రాజరాజేశ్వరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉగాది ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు మంగళవారం స్వామి, అమ్మవార్ల రథోత్సవం మిగతా 2లో



రంగంలోకి దిగిన

# టీడీపీ పెద్దలు..!

- కెఇ ప్రభాకర్‌ను బుజ్జగించే ప్రయత్నం
- ససేమిరా అంటున్న మాజీ మంత్రి



**కర్నూలు, సూర్య ప్రతినిధి:** చిర కాలంగా తెలుగుదేశం పార్టీలో ఉన్న మాజీ మంత్రి కెయి ప్రభాకర్‌ను బుజ్జగించేం దుకు ఆ పార్టీ నేతలు రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. ఆయనతో చర్చించేందుకు పార్టీ కీలక నేతలను కర్నూలుకు పంపినట్లు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలు స్తోంది. ఆయనతో గత రెండు రోజులుగా జరుపుతున్న చర్చలు కొలిక్కి రాలేదని సమాచారం. తనకు సీటు ఇవ్వక పోవడంపై కెయి ప్రభాకర్ అసంతృప్తికి కారణమని వెల్లడవుతోంది. కుటుంబంలో నెలకొన్న భిన్నాభిప్రాయాల కారణంగా పత్తికొండ సీటును తన సోదరుడు, మాజీ ఉప ముఖ్యమం త్రి కెయి కృష్ణమూర్తి కుమారుడు కెయి శ్యాంబాబుకు కేటాయించాల్సి వచ్చింది. దాంతో ఆయన డోన్ శాసన సభా స్థానాన్ని ఆశించి అక్కడ కార్యాలయం ప్రారంభించడానికి ప్రయ త్నించారు. అయితే పార్టీ అందుకు అంగీకరించలేదు. ఆ సందర్భంలో ఇంటికి ఒక సీటు మాత్రమే ఇవ్వాలని పార్టీ నిర్ణయించిన కారణంగా సోదరులు ఇద్దరూ ఏకాభిప్రాయానికి వచ్చి ఎవరి పేరు తెలియజేస్తే వారికి టికెట్ కేటాయి స్తామని పేర్కొన్నట్లు వెల్లడవుతోంది. ఆ తరువాత పార్టీ ప్రకటించిన తొలి జాబితాలో తాను ఆశించిన పత్తికొండ స్థానాన్ని శ్యాంబాబుకు, డోన్ శాసన సభా స్థానాన్ని మిగతా 2లో

షడ్రుచుల సమ్మేళనమే

# ఉగాది

- రంగుల కేళితో మునిగి తేలిన యువకులు
- పంచాంగ శ్రవణంతో కొత్త సంవత్సరానికి స్వాగతం..


రంగుల్లో కేరింతలు కొడుతున్న యువకులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ పండితులు పంచాంగ శ్రవణంతో స్వాగతం పలికారు. నక్షత్ర గమనానికి ఆది ఉగాది. అంటే సృష్టి ఆరంభమైన దినమే ఉగాది. యువత కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ రంగులు చల్లుకుంటూ కేరింతలు కొట్టారు. చైత్రశుద్ధ పాడ్యమి నాడు సంవత్సరాది ఉగాదిగా ఆచరణీయమని పండితులు పేర్కొంటున్నారు. ఈ పండుగ ప్రత్యేకత ఉగాది పచ్చడి. ఈపచ్చడిలో చేరే పదార్థాలలో వేప పువ్వు ముఖ్యమైనది. బెల్లం, కొత్త చింతపండు పులుసు, మామాడి ముక్కలు, అరటిపళ్ల గుజ్జు కూడా చేర్చి తీపి, పులుపప్పు, చేదు, వగరు, కారం అనే పచ్చడిగా తయారు చేస్తారు. దీనినే షడ్రుచుల సమ్మేళనం అంటారు. జీవితంలో కష్టసుఖాలు ఆనంద విషాదాలుగా మిగతా 6లో

12న వైకాపాలోకి **చక్రపాణిరెడ్డి..?** 5లో

నూతన విద్యుత్ స్తంభం **ఏర్పాటు** 8లో

మాజీ మంత్రి ఫరూక్‌కు

# తృటిలో తప్పిన ప్రమాదం

- తమ్మరాజుపల్లె వద్ద రోడ్డు ప్రమాదం
- గేదెలను ఢీకొన్న కారు
- బెలూన్‌లు తెరుచుకోవడంతో స్వల్ప గాయాలు
- నంద్యాల ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స
- పలువురు నేతల పరామర్శ వార్త 7లో


పరామర్శిస్తున్న బైరెడ్డి శబరి, బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

సూర్య

బుధవారం | 10 ఏప్రిల్ 2024

మనిషి జీవితంలో ఎదురయ్యే కష్టాలు, సుఖాలు,

# ఆనందాలు, బాధలన్నింటికి ఉగాది పచ్చడి ప్రతీక

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలందరికీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలను తెలిపారు. తొలుత క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ జి.సృజనను వేద పండితులు, అర్చకులు కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలిపి కలెక్టర్‌ను ఆశీర్వదించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడతూ తెలుగువారి పండుగలలో ఉగాది పండుగ ఎంతో గొప్ప పండుగన్నారు. ఉగాది పండుగ రోజున తీపి, పులుపు, చేదు, వగరు, ఉప్పు, కారంతో తయారు చేసిన ఉగాది పచ్చడిలాగే మనిషి జీవితంలో సంవత్సరం పొడవునా ఎదురయ్యే


ఉగాది పచ్చడి స్వీకరిస్తున్న దృశ్యం

కష్టాలు, సుఖాలు, ఆనందాలు, బాధలన్నింటికి ఉగాది పచ్చడి ప్రతీక అని అన్నింటిని సమానంగా స్వీకరించాలనే సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుందన్నారు. ఉగాది పేరులో యుగ ఆది అనే అర్థం ఉందని, అనగా ఈ ఏడాది ప్రారంభమని, తెలుగువారికి ఉగాది పండుగతోనే సంవత్సరం ప్రారంభమవుతుందన్నారు. ప్రజలందరూ సుఖ, సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ సూచనల మేరకు క్రోధి నామ సంవత్సరం ఉగాది వేడుకలు-2024 సందర్భంగా కర్నూలు జిల్లాలోని దేవాలయంలో పనిచేస్తున్న ఒక వేదపండితుడు, ఇద్దరు అర్చకులను గుర్తించి ఒక్కొక్కరికి రూ.10,116లు సంభావన, శాలువ, పండ్లు, ప్రశంసపత్రాలను కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ నారాయణరెడ్డి, వేదపండితులు మల్లికార్జునశర్మ, అర్చకులు సత్యనారాయణస్వామి, నరసింహమూర్తి, దేవాదాయ ధర్మాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# రంగంలోకి దిగిన టీడీపీ పెద్దలు.!

(మొదటిపేజీ తరువాయి)

కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డికి కేటాయిస్తూ టిడిపి తొలి జాబితా విడుదల చేసింది. ఈ టికెట్ల కేటాయింపుపై కెయి ప్రభాకర్ ఎలాంటి స్పందన వ్యక్తపర్చలేదు. అయితే డోన్‌లో తాను వ్యతిరేకిస్తున్న సుబ్బా రెడ్డికి టికెట్ నిరాకరించడంతో కెయి ప్రభాకర్ సంతృప్తి చెంది ఉంటాడని భావించారు. అయితే గత కొద్ది రోజుల నుంచి మౌనంగా ఉన్న ఆయన పార్టీ మారేందుకు ప్రయత్నాలు ప్రారంభించడంతో టిడిపి పసిగట్టినట్లు తెలుస్తోంది. కెయి ప్రభాకర్ అసంతృప్తిని గుర్తించిన వైసిపి నాయకులు కొందరు ఆయనతో చర్చించి పార్టీలోకి ఆహ్వానించేందుకు రంగం చేశారని తెలిసింది. ఇందులో భాగంగా కర్నూలు లోక్‌సభ స్థానాన్ని కేటయాయించేందుకు కూడా సుముఖత వ్యక్తం చేసినట్లు చర్చ సాగుతోంది. ఈ హామీతో ఆయన పార్టీ మారేందుకు అంగీకరించి తెలుగుదేశం పార్టీ నాయకులతో పార్టీ మార్పు మినహా ఇతర అంశాలు చర్చించాలని లేదంటే వెళ్లవచ్చని పేర్కొన్నట్టు రెండు ప్రధాన పార్టీల నాయకులు, కార్యకర్తల మధ్య చర్చ సాగుతోంది. అయితే ఇప్పటికే కర్నూలు లోక్‌సభ స్థానాన్ని బివై రామయ్యకు కేటాయిస్తూ ఆయన ప్రస్తుతం నిర్వహిస్తున్న పార్టీ జిల్లా అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించారు. దాంతో ఆయన నియోజకవర్గంలో పర్యటిస్తూ పార్టీ నేతలతో చర్చిస్తు న్నారు. ఇలాంటి సమయంలో కెయి ప్రభాకర్‌కు టికెట్ ఇస్తే పార్టీలో కొంత గందరగోళం నెలకొంటుందని వైసిపి నేతల అంతరంగిక చర్చల్లో వినిపిస్తోంది. ఈ స్థానాన్ని వాల్మీకులకు కేటాయించడంతో పార్టీలో పలువురు నేతలు మౌనం వహించారు. ఇపుడు వాల్మీకుల నుం చి ఆ స్థానాన్ని మరో సామాజికవర్గానికి కేటాయిస్తే ఇబ్బందులు వస్తాయన్న అనుమానం వ్యక్తమవుతోంది. మరో వైపు కెయి ప్రభాకర్ పార్టీ మారితే వారి కుటుంబానికి, సామాజిక వర్గానికి చెందిన ఓటు బ్యాంకును ప్రధానంగా ఎటు వైపు వెళ్తుందన్న అంశం కూడా తెరపైకి వచ్చింది. ఈ ఓటు బ్యాంకులోని మెజారిటీ ఓటర్లు కెయి కృష్ణమూర్తి వెంట వెళ్తారా కెయి ప్రభాకర్ వెంట ఉంటారా అనేది కూడా లెక్కలు వేస్తున్నట్లు సమాచారం. మరో వైపు టిడిపి నేతలే కాకుండా కెయి కుటుంబ సన్నిహితులు కుల పెద్దలు సైతం అన్నదమ్ముల మధ్య తలెత్తిన విబేధాల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలుస్తోంది. ఐక్యంగా ఉంటేనే మంచిదని లేదంటే రాజకీయంగానే కాకుండా ఇతర ఇబ్బందులు తలెత్తే ప్రమాదం లేకపోలేదని వారు హెచ్చరిస్తున్నట్లు సమాచారం. దీంతో పార్టీ మారాలన్న నిర్ణయానికి వచ్చిన కెయి ప్రభాకర్ ఎలాంటి నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటిస్తారోనని అందరూ ఆసక్తికరంగా ఎదురు చూస్తున్నారు. ఆయన నిర్ణయం అనంతరం తెలుగుదేశం పార్టీ దిద్దుబాటు చర్యలు తీసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడనున్నాయి. మొత్తం మీద కెయి ప్రభాకర్ విషయం ఒక్క సారిగా తెరపైకి రావడంతో జిల్లా రాజకీయాల్లో ప్రస్తుతం ఇదే ప్రధాన చర్చనీయాంశంగా మారింది.

# సర్వమతాల ప్రార్థనలు

**కర్నూలు సిటీ, మేజర్‌న్యూస్:** నగరంలోని ప్రముఖ హోమియోపతి డాక్టర్ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. మంగళవారం ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్లు భాస్కర్‌రెడ్డి దంపతులకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ప్రజలకు ఇలాగే సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

కనుల పండువగా

# స్వామి అమ్మవార్ల రథోత్సవం







మొదటిపేజీ తరువాయి)

అంగరంగ వైభవంగా సాగింది.ముందుగా ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామి అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉత్సవమూర్తులను వల్లకీలో ఆశీనులు చేసి ఊరేగింపుగా రథశాల వద్దకు తీసుకెళ్లి రథంపై అధిష్టింపజేశారు. అనంతరం స్థానాచార్యులు రథాంగపూజ ,రథాంగహోమం, రథాంగబలి నిర్వ హించారు. అర్చకులు ఉత్సవ మూర్తులకు ప్రత్యేక హారతులిచ్చారు.జగద్గురు పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ 1008 డా.చెన్న సిద్ధరామ పండితారాధ్యా శివాచార్య మహాస్వామీజీ, దేవస్థాన కార్యనిర్వహణాధికారి పెద్దిరాజు,అధికారులు రథానికి కూష్మాండబలి సమర్పించారు. అనంతరం రథానికి ప్రత్యేక హారతి ఇచ్చి రథోత్సవాన్ని ప్రారంభించారు. ఈ వేడుకలో లక్షలాది మంది కన్నడ భక్తులు పాల్గొని సిరిగిరి మల్లయ్య... మహాత్మ మల్లయ్య..అని కొనియా డుతూ ఓంకారనాద ధ్వనుల మధ్య రథంపైకి అరటి పండ్లు,ఖర్జూరాలు, కలకండ విసిరి భక్తి చాటుకున్నారు. స్వామి, అమ్మవార్లను దర్శించుకుని పరవశించిపోయారు. గంగాధర మండపం నుంచి నంది మండపం వరకు సాగిన ఈ రథోత్సవంలో కర్ణాటక జాంజ్,వీరగాసీ,కన్నడ జానపదడోలు,కోలాటం, చెక్కభజన,పగటి వేషాల ప్రదర్శన, బుట్టబొమ్మలు, గొరవయ్యల నృత్యం, తప్పెట్లు, కొమ్ము వాయిద్యాలు,నందికోలు నృత్యాలు ఆలరించాయి.కాగా రథోత్సవ దర్శనం ద్వారా సర్వపాపాలు తొలగిపోతాయని,కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం.



**కోర్కెలు తీర్చే రమావాణీసేవిత రాజరాజేశ్వరి**

ఉగాది మహోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు శ్రీభ్రమరాంబాదేవి రమావాణిసేవిత రాజరాజేశ్వరి అలంకారంలో భక్తులకు కటాక్షిం చింది.చతుర్భుజాలు కలిగిన ఈ దేవి పాశం,అంకుశం,పద్మం, చెరకుగడను ధరించి దర్శనం ఇచ్చారు.ఈ దేవిని దర్శించడం వలన కోరిన కొర్కెలు నెరవేరుతాయని,సమస్యలన్నీ తొలగిపోతాయని భక్తుల విశ్వాసం.



**నేడు ఉగాది ఉత్సవాలకు పూర్ణాహుతి**

ఈ నెల 5 వ తేదీ నుంచి ప్రారంభమైన ఉగాది మహో త్సవాలకు బుధవారం పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించనున్నారు. అమ్మవారికి భ్రమరాంబాదేవి నిజాలంకరణ,స్వామి అమ్మవార్లకు అశ్వవాహనసేవ,ఆలయ ఉత్సవం నిర్వహిస్తారు.దీంతో ఉగాది మహో త్సవాలు ముగుస్తాయి.







# గాయత్రి మాత ఆలయంలో పంచాంగ శ్రవణం


పంచాంగ శ్రవణం చేస్తున్న వేద పండితులు దక్షిణామూర్తి

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** పట్టణంలోని గాయత్రి మాత ఆలయంలో తెలుగు సంవత్సరాది ఉగాదిని పురస్కరించుకొని మంగళవారం పంచాంగ శ్రవణం నిర్వహించారు. వేద పండితులు దక్షిణామూర్తి ఈ సంవత్సరం ఎలా ఉంటుందో వివరించారు. ద్వాదశ రాశులకు సంబంధించి వివరాలు తెలిపారు. వర్షాలు, విపత్తులు ఎలా ఉంటా యన్నది ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి మాత ఆలయ కమిటీ సభ్యులు, పుర ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గంగుల నాని సమక్షంలో టిడిపిని వీడి వైకాపాలో చేరిక

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్ళగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల సందర్భంగా గ్రామంలో 150కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్ఆర్సి పిలో చేరారు.కొంకల కృష్ణారెడ్డి, బద్రి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ బత్తుల సుబ్బారాయుడు, మాజీ సర్పంచ్ మైసూర్ ఓబులేసు,ఈశ్వరయ్య,వై.సాంబశివుడు, రామకృష్ణ, లక్ష్మీ నరసయ్య, నరసింహ బ్రదర్స్, ఖాసిం వలి, మద్దూరు శ్రీను, వెంకట రమణ, కరీముల్లా, చంద్ర, ఓబులేసు, కరీముల్లా, హేమంత్ ధర్మ,అనిల్, వంశీ, సంజీవ బ్రదర్స్ లను ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి వైకాపా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ డైరెక్టర్ గంగుల విజయ సింహ రెడ్డి, పెట్ల గోపాల్, పెట్ల రాజా, పెట్ల చిన్న


వైకాపాలో చేరిన దృశ్యం

గోపాల్, మంగలి పురుషోత్తం, షూలం సుబ్బయ్య, బివి కృష్ణ తదిత ర వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పెద్దకడుబూరులో ఏడు గడ్డివాములు దగ్ధం

**రూ. 3 లక్షల వరకు ఆస్తి నష్టం**



**పెద్దకడుబూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్ర మైన పెద్దకడుబూరు గ్రామంలో మంగళవా రం మధ్యాహ్నం సమయములో అగ్ని ప్రమాదానికి గురై ముగ్గురు రైతులకు సం బంధించిన 7గడ్డివాములు పూర్తిగా దగ్ధం అయి దాదాపు రూ 3 లక్షలు రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగిందని బాధితులు మేషక్. డేవిడ్. కుంబరిఈరన్న లు మం మంగళవారం విలేకరులకు తెలిపారు. అలాగే గ్రామానికి సమీపంలో బనవాసి గ్రామానికి వెళ్ళే రోడ్డు ప్రక్కన ముగ్గురు రైతులు కలిసి పశువుల గడ్డిని వేలాది రూపాయలతో కోనుగోలు చేసి గడ్డి వాము లుగావేసుకోవడం జరిగిందన్నారు. అయితే మంగళవారం రోజున మధ్యాహ్నం సమయంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు గడ్డివాములకు నిప్పు పెట్టి ఉండవ చ్చునని తమకు అనుమానం కలుగుతోంద ని వారన్నారు. అయితే మంటలను ఆర్పిం దెకు అగ్ని మాపక సిబ్బందికి ఫోన్ ద్వారా సమాచారం అందించా మని అయన అధికారులు ఏమాత్రము పట్టించుకోవడం లేక పోవడంతో మొత్తం గడ్డివాము లుమం టలకు కాలి బూడిద అయిందని వారు తెలిపారు. ఏది ఏమైనా ప్రభుత్వం నుంచి తమకు ఆర్థిక సహాయం అందించాలని వారు ప్రభుత్వ అధికారులను. కోరారు.

# జోరుగా ముందస్తు అడ్మిషన్లు

**– ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ స్కూళ్ల యజమాన్యం**
**– చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు**

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** ప్రస్తుత విద్యా సంవత్సరం ముగియక ముందే కార్పొరేట్, ప్రైవేట్ స్కూళ్ల యజమాన్యాలు వచ్చే విద్యా సంవత్సరానికి జోరుగా ముందస్తు ఆడ్మిషన్లు మొదలు పెట్టాయి. ముందుగా సీటు రిజర్వేషన్ చేసుకుంటే రాయితీ ఇస్తామని మభ్య పెడుతుండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆశ పడుతున్నారు. నిబంధనల ప్రకారం ప్రతి స్కూళ్లో నిర్ణీత ఫీజుల బోర్డులు ఏర్పాటు చేసి విద్యా సంవత్సరం ముగిశాక వచ్చే విద్యా సంవత్సరానికి ఆడ్మిషన్లు చేసుకోవాలి. కానీ పట్టణంలోని కొన్ని స్కూల్లు చెట్టు పేరు చెప్పుకొని కాయలు అమ్ముకొనే రీతిలో వ్యవహరిస్తున్నాయి. నర్సరీ నుంచి 10వ తరగతి వరకు ముందస్తు అడ్మిషన్లు చేసుకుంటూ, అందినకాటికి దండుకుంటున్నాయి. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలని ప్రైవేట్ స్కూళ్ల వైపు మొగ్గుచూపుతున్నారు. దీని ఆసరాగా తీసుకున్న కార్పొరేట్, ప్రైవేట్ స్కూల్స్ యజమాన్యాలు నిబంధనలకు నీళ్లొదలి వసూళ్లు చేసుకుంటున్నాయని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. పోటా పోటీగా ప్రైవేట్ స్కూళ్లలో ఆడ్మిషన్లు చేయించుకునేందుకు యజమాన్యాలు ఆయా స్కూళ్లలో పనిచేస్తున్న టీచర్లకు టార్గెట్లు పెడుతూ, ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం. ముందస్తు ఆడ్మిషన్ల కోసం ప్రైవేట్ స్కూళ్ల యజమాన్యాలు ఆయా స్కూళ్లలో పని చేస్తున్న సిబ్బందితో కలిసి గ్రామీణ ప్రాంతాల్లో జోరుగా ప్రచారాలు కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని యజమాన్యాలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో వారి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండాపోయిందని ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన విద్యాశాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు.

## జై భీమ్ ర్యాలీని విజయవంతం చేయండి

**కర్నూలు క్రైమ్, మేజర్న్యూస్:** ఏప్రిల్ 14న జరిగే జై భీమ్ ర్యాలీని విజయవంతం చేయాలని మాదిగ జేఏసీ పిలుపునిచ్చింది. మంగళవా రం నగరంలోని అంబేద్కర్ భవన్‌లో జై భీమ్ ర్యాలీ కరపత్రాలు ఆవి ష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి మూలి ంటి మారెప్ప, మాదిగ జేఏసీ అధ్యక్షుడు సోమసుందరం, మాదిగ జేఏసీ ప్రధాన కార్యదర్శి అనంతరత్నం, మాదిగ ఐఎన్‌టీయూసీ నాయ కులు బతుకన్న, నాయకులు రేపల్లె ప్రతాప్, కిరణ్‌మాదిగ, రాజేష్, లాజరస్, బైరాపురం రాజు, కాశిపోగు గిడ్డన్న, శివప్రసాద్ మాట్లాడారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించే ర్యాలీని విజయవంతం చేయాలన్నారు.



## మల్లన్న సేవలో నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** ఉగాది పర్వదినం సందర్భంగా శ్రీశైల భ్రమ రాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి దర్శించుకున్నారు.ఆలయ రాజగోపు రం వద్ద ఈవో పెద్దిరాజు, అధికారులు,అర్చక స్వాములు ఆలయం మర్యాదలతో ఆహ్వానం పలికారు.స్వామి అమ్మవార్ల దర్శనం అనం తరం వేద పండితులు వేద ఆశీర్వచనలు వల్లించగా అధికారులు శేష వస్త్ర,లడ్డు ప్రసాదాలు,జ్ఞాపికతో సత్కరించారు.



# ఆస్తి పన్నుపై రాయితీని సద్వినియోగం చేసుకోండి

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు మున్సిపాలిటీ పరిధిలో 2024-2025 కు సంబంధించి ముందస్తు ఆస్తి పన్ను బకాయిలు చెల్లించి ఐదు శాతం వడ్డీ రాయితీని సద్వి నియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి తెలిపారు. ఎమ్మిగనూరు పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఏప్రిల్ 30వ తేదీలోపు చెల్లించి రాయితీ ని పొందవచ్చన్నారు. మున్సిపల్ కార్యాలయంలో లేదా ఆయా వార్డు సచివాలయాల్లో, ఆన్లైన్ ద్వారా కూడా పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# తెలంగాణ మద్యం స్వాధీనం



**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రి లోని టోల్గేట్ వద్ద మంగ ళవారం ఉదయం చాగలమర్రి టోల్ గేట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తూ ఉండగా హైదర బాద్ నుండి బద్వేల్ కి తెలంగాణకు చెందిన 11 మాంషన్ హౌస్ లీటర్ బాటి ళ్లను ఏపి 39 యూపి 0779 మినీ లారీలో వైఎస్సార్ కడప జిల్లా అట్లూరు మండ లం మన్నెం వారి పల్లి గ్రామంకి చెందిన మన్నెం మధు సుధన్‌రెడ్డి అనే వ్యక్తి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అమ్ముకో వడా నికి తీసుకుని వెళ్తుండగా సదరు వ్యక్తిని ఆధుపులోకి తీసు కుని, మద్యం సీసాలని, లారీని స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగింది.అలాగే ఆంధ్ర మద్యం స్వాధీన ం మంగళవారంఉదయం చాగలమర్రి మండలం పెద్ద వంగలి గ్రామం నందు నాగిన్ బాష అనే వ్యక్తి వద్ద 19 క్వార్టర్ బాటిళ్ళు స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేయడం అయినది. ఎస్సై రమణయ్య తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తుని చేపట్టిన ట్లు ఆయన తెలిపారు.

## ఐయుఎంఎల్ పార్టీ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు అక్బ ర్ ఖాన్ సొంత నిధు లతో పట్టణంలోని నందమూరి నగర్ లో పేద ముస్లిం ప్రజలకు సుమారు 300 కిట్లు పంపిణీ చేశారు.ఈ రంజాన్ పంపిణీ కార్యక్రమంలో ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ ఉమ్మడి జిల్లా ప్రెసిడెంట్ మౌలానా అబ్దుల్ సలాం మరియు ఏపీఐయుఎంఎల్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మౌలానారఫీఉద్దీన్ మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని మహిళపై వ్యక్తి ఆత్మహత్యా యత్నం

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బినిగేరి గ్రామానికి చెందిన ముత్తుకూరు రాముడు మతిస్థిమితం లేని మహిళపై ఆత్య హత్యా యత్నానికి పాల్పడ్డాడు. సోమవారం మహిళపై ఆత్మహత్య యత్నానానికి పాల్పడు తుండడంతో స్థానికులు కేకలు వేయడంతో ముద్దాయి పరారు కావడం జరిగింది. మంగ ళవారం బాధితురాలు అన్న గొల్ల లక్ష్మన్న ఫిర్యాదు మేరకు ఆస్పరిలోని అంబేద్కర్ సర్కి ల్ ముద్దాయిని అరెస్టు చేసి, కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు సిఐ హనుమంతప్ప తెలిపారు. ఇందులో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


ముద్దాయిని అరెస్టు చూపుతున్న పోలీసులు

## 15వ వార్డులో గ్యాస్ లీకేజీ మహిళకు తీవ్రగాయాలు


గ్యాస్ లీకేజీలో తీవ్ర గాయాలైన రెడ్డి పోగు ప్రశాంతి

**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని 15,వ వార్డులో హరిజన వాడ పాఠశాలకు అతి సమీపంలో గ్యాస్ లీకేజీ కావడంతో రెడ్డి పోగు వెంకట్రాముడు భార్య ప్రశాంతికి, అల్లుడు దుశ్యాంతులకు నిప్పు అంటుకోవ డంతో ప్రశాంతి ఇంట్లో నుంచి బయటకు వస్తుండగా ఇంటి బయట ఉన్న మామ వెంకటేశ్వర్లు ఆమెపై నీళ్లు చల్లాడు పక్కనే ఉన్న కొంతమంది యువకులు మంటలను ఆర్పి వేసి భర్త వెంకట్రాముడుకు సమాచారం ఇవ్వడంతో అతను సంఘటన స్థలానికి చేరుకొని అక్కడి నుండి వెల్దుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. ఇక్కడ వైద్యులు అందుబాటులో లేకపోవడంతో ఒక్కరే స్టాఫ్ నర్స్ ఉండడంతో బాధితురాలు రెడ్డి పోగు ప్రశాంతికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స చేశారు. మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ప్రభుత్వ హాస్పిట లకు రెఫర్ చేసినట్లు సమాచారం.

# రాముల దేవాలయంలో పంచాంగ శ్రవణం

**వెల్దుర్తి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని శ్రీ రాముల దేవాలయంలో గ్రామ పెద్దలు మాజీ ఎంపీపీ బొమ్మన దశరథ రామి రెడ్డి ,మాజీ బ్రహ్మగుండం ఆలయ చైర్మన్ బొమ్మన సుబ్బారెడ్డి లు పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు కిట్టయ్యా స్వామి పంచాంగ శ్రవణము నిర్వహించారు. ముందుగా వెల్దుర్తి పట్టణ ప్రజలకు శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంవత్సరం వర్షాలు అధికంగా పడతాయని నల్లరేగడి భూములు పంటలు బాగా పండుదాయని, ఎర్ర రేగడి పొలాలకు బలం బాగా ఉంటుందన్నారు. ప్రసాదులు కూడా బాగుంటాయని పేర్కొన్నారు.

సూర్య



## తీపి,చేదు కలయికలే ఉగాది.. వైసీపీ ఇంఛార్జ్ బుసినే విరుపాక్షి..

**ప్రతి ఒక్కరూ తెలుగు సంవత్సరానికి స్వాగతం పలకాలి..**
**త్రైత సిద్ధాంత ఉగాది క్యాలెండర్ విడుదల చేసిన విరుపాక్షి..**


ఆయా పార్టీల నుండి వచ్చిన వారిని వైసీపీలోకి ఆహ్వానిస్తున్న ఇంచార్జ్ విరుపాక్షి

**ఆలూరు,మేజర్‌న్యూస్ :** తీపి,చేదుల కలయికే ఉగాది అని అన్నీరుచులనుచూసే ఒకేఒక్క పర్వదినం ఉగాది అని రైతులకు ఉగాది నుండి కొత్త సంవత్సరం ఆరంభ మవుతుందని ప్రతి ఒక్కరు తెలుగుసంవత్సరానికి ఆహ్వానం పలకాలని ఆలూరు వైసిపి ఇంచార్జ్ విరుపాక్షి అన్నారు.మంగళవారం చిప్పగిరి లో తన నివాసంలో త్రైత సిద్ధాంత గురువు కీ.శే. శ్రీ ఆచార్య ప్రభోదానంద ఆశీస్సులతో వారి శిష్యులు నూతన తెలుగు సంవత్సర క్యాలెండర్ ను విరుపాక్షి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో హిందూధర్మం ను అందరికి పరిచయం చేస్తూ శ్రీ కృష్ణ బోధనలను ప్రజలకు తెలియచెబుతున్న స్వామి ప్రభోదానంద సూక్తులు ప్రతి ఒక్కరికి అవసరం అని అన్నారు.అంతకుముందు ఆలూరు నియోజకవర్గంలోని హొలగుంద,జోహారాపురం, మొలగవల్లి గ్రామాలకు చెందిన టిడిపి ఇతర పార్టీల నాయకులు వైసీపీ లోకి చేరడంతో వారికి కండువాలు వేసి వైసిపి లోకి సాదరంగా ఆహ్వానించారు.రాష్ట్రంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన మళ్లీ కావాలని ప్రజలు ఆశిస్తున్నారని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే జగనన్న ముఖ్యమంత్రి కావాలని సకాలంలో వర్షాలు వస్తాయని వృద్ధులకు, వితంతులకు పెన్షన్ ఒకటో తేదీన ఇంటి దగ్గరే అందిస్తుంటే చంద్రబాబు వాలంటీర్లను రద్దు చేశారని అన్నారు.అక్క, చెల్లెమ్మలకు ఆసరా,చేయూత, రైతులకు రైతు భరోసా,డ్రైవర్ లకు వాహనమిత్ర సౌకర్యం కల్పించారనిఅన్నారు. రాష్ట్రంలో వైసీపీ పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు వైసిపిలోకి చేరుతున్నారు. హొలగుంద దిడ్డి కాలనీ,అయోధ్య నగర్‌కు చెందిన తప్పేట మల్లయ్య,సినిమా మల్లి, మచ్చి మల్లయ్య, అనుమేష్,సూరెడ్డి, గాదెప్ప,వీరేష్, కొంతమయ్య, కంబలి గాది, నాగరాజుతో పాటు 20 కుటుంబాలకు చెందిన వారు వైసిపి పార్టీ లోకి చేరారు.అలాగే ఆస్పరి మండలం జోహారాపురం కు చెందిన వైఎస్ సర్పంచ్ జనార్దన్,ప్రకాష్, బొజ్జన్న,మొలగవల్లికి చెందిన పరశురాంతో పాటు పలువురు వైసీపీలోకి చేరగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి టీడీపిలోకి 25 కుటుంబాలు చేరిక


కండువా కప్పి ఆహ్వానిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని రుద్రవరం మండలం పెద్దకంబాలూరు గ్రామంలో తాలూకా టిడిపి నాయకులు భూమా భార్గవ రామ్‌సమక్షంలో సోమవారం పలువురు వైకాపాలు వీడి టీడీపీలో చేరారు. పెద్దకంబాలూరు గ్రామంకు చెందిన సానిక పుల్లమ్మ (వార్డు మెంబర్ ), నల్లా గురప్ప, అర్వగాండ్ల ప్రసాద్, చిన్న ప్రసాద్, జయరాజ్, ఆంజనేయులు, నల్లోల్లా గురప్ప మరియు వీరి అనుచర వర్గం 25 కుటుంబాలు భార్గవ్ రామ్ ఆధ్వర్యంలో వైస్సార్సీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. భార్గవ్ రామ్ వారికి పచ్చ కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు.

## బీవీ జయ నాగేశ్వరరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరిక


బీవీ సమక్షంలో టిడిపిలో చేరుతున్న దృశ్యం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు మండలం కే.తిమ్మాపురం గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ నాయకులు బిటి బతకన్న, మద్దిలేటి, మల్లికార్జున, శ్రీరాములు, వెంక టేష్, హేమంత్‌నాయుడు, వీరాంజనేయులు, రాజు, తిరుమలేష్ గౌడ్, లింగమూర్తి, రామలింగప్పలతోపాటు 100 మంది టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ జయ నాగేశ్వరరెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలు చేరిన వారిని కండవల కప్పి సాధారణంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఉమ్మడి ఎన్డీఏ కూటమి పార్టీ ప్రవేశ పెట్టిన వివిధ పథకాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలోకి చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం


మహిళలతో మాట్లాడుతున్న వీరభద్ర గౌడ

**దేవనకొండ ,మేజర్ న్యూస్ :** రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి జరగాలంటే అదికేవలం టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని ఆలూరు టీడీపీ ఎమ్యెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ అన్నారు. ఎన్నికల ప్రచారాన్ని ఆయన మంగళవారం దేవనకొండ మండలంలోని గద్దరాళ్ల, నెల్లిబండ,బండగట్టు,మచాపురం, కరివేముల గ్రామాలలో చేపట్టారు.ముందుగా గద్దరాళ్ల గ్రామంలో మారెమ్మ దేవతకు ప్రత్యేక పూజలు చేసుకొని ప్రచారాన్ని అక్కడ నుండే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాయమాటలు చెప్పి రాష్ట్ర అభివృద్ధిని ఏ మాత్రం పట్టించుకోవడంలేదన్నారు.కేవలం బటన్ నొక్కుతూ ప్రచార ఆర్భాటాలు చేస్తున్నారని విమర్శించారు.ఇలాంటి వారి కల్లిబొల్లి మాటలు చెబుతూ మరొక్కసారి అవకాశం ఇవ్వాలని నాటకాలు ఆడుతున్నారని కాబట్టి అలాంటి వారిని రానున్న ఎన్నికల్లో తరిమి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.ఈ ఎన్ని కలలో కూటమి అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్,రామదాసు గౌడ్,బడిగింజల రంగన్న,మలకన్న,రామారావు నాయుడు,మల్లికార్జున గౌడ్,ఆకుల వీరేశ్,కప్పట్రాళ్ల మల్లికార్జున,ఉచ్చిరప్ప, సర్పంచ్ భాస్కర్,మహేశ్వర రెడ్డి, రాజగోపాల్ గౌడ్,రాజశేఖర్ గౌడ్, ఎంపిటిసి తిమ్మప్ప,చాంద్,రామాంజనేయులు,బాలు పాల్గొన్నారు.

## ఇఫ్తార్‌లో విందులో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే అభర్థులు


పండ్లు తినిపిస్తున్న దృశ్యం

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** కర్నూలు వైసీపీ ఎంపీ అభ్యర్థి బి.వై.రామయ్య, ఎమ్మెల్యే అభ్యర్థి ఎఎండి.ఇంతియాజ్ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. మంగళవారం నగరంలోని 45వవార్డు కప్పల్‌నగర్‌లోలోని అజుముద్దీన్ మజీద్ లో నిర్వహించిన ఇఫ్తార్‌విందులో పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి ముందుగా ప్రార్థనలు చేశారు. అనంతరం రోజా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లింలకు పండ్లు తినిపించి విరమింపజేశారు. కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి: టీజీ భరత్


టీడీపీలో చేరిన దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి ఒక్కరూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీలో చేరిన నాయకులతో కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. మంగళవారం మౌర్య ఇన్‌లోని ఆయన కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ కర్నూలు సిటీ ఉపాధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో 56వవార్డుకు చెందిన మహిళలు, యువకులు టీజీ భరత్‌ను కలిసి మద్ధతు ఇచ్చారు. నియోజకవర్గంలో టీజీ భరత్ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడతామని టీజీ భరత్‌తో వారు చెప్పారు. ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సూపర్‌సిక్స్ పథకాలతోపాటు తన ఆరు గ్యారంటీలను విస్తృత్తంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ ఐదేళ్లలో రాష్ట్రం సర్వనాశనమైందన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిపిస్తేనే రాష్ట్రం బాగుపడుతుందన్నారు. కర్నూలులో తాను గెలిస్తే ప్రతి ఒక్కరికీ సంక్షేమం, అభివృద్ధి అందించేందుకు కృషి చేస్తానని టీజీ భరత్ హామీ ఇచ్చారు. కర్నూలుకు పరిశ్రమలు తీసుకవచ్చి యువతకు ఉద్యోగవకాశాలు కల్పిస్తానని భరోసా ఇచ్చారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే 20లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ ప్రజల్లో చైనత్యం తీసుకరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో 13వవార్డు నాయకులు శ్రీనివాసరెడ్డి, ఏలియా పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న భూమా అఖిలప్రియ, భూమా జగత్


దర్శణానికి వెలుతున్న భూమా అఖిలప్రియ, భూమా జగత్

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** దొర్నిపాడు మండల పరిధిలోని డబ్ల్యు గోవిందిన్నె గ్రామంలోని మూల పెద్దమ్మ తల్లిని ఆళ్లగడ్డ టీడీపీ అభ్యర్థి మాజీ మంత్రి భూమా అఖిలప్రియ టీడీపీ యువనాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డీలు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భూమా అఖిలప్రియ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని పెద్దమ్మ తల్లిని దర్శించుకొని మొక్కుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, ఇతర కుటుంబ సభ్యులు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తితిదే ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** శ్రీ క్రోధి నామ సంవత్సర చైత్రశుద్ధ పాఢ్యమి సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో కర్నూలు నగరం కుమ్మరి వీధిలోని శ్రీరాంబొట్ల దేవస్థానంలో శ్రీపాద నరేష్‌కుమార్‌శర్మచే పంచాంగ పఠనం చేయించారు. ఈ సందర్భంగా రాజాది నవనాయకుల ఫలితాలు, ద్వాదశ రాశుల ఫలితాలు వినిపించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ నగరూరు దీప్తి, కార్పొరేటర్ శ్రీనివాసరావు, ఆలయ నిర్వహణాధికారి పి.దినేష్, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ధర్మప్రచార మండలి సభ్యులు పసుపులేటి నీలిమ, ముద్రికా కళాశ్రవంతి అధ్యక్షుడు పివి.భాస్కర్, అర్చకులు కె.గిరీశ్వరశర్మ, ఆలయ కమిటీ సిబ్బంది పెద్ది శ్రీనివాసులు, కృష్ణకాంత్‌శర్మ, జె.విజయ్‌కుమార్, సంపతి రామక్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.


పంచాంగ శ్రవణం చేస్తున్న దృశ్యం

## ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:**

ప్రజలు వచ్చే ఎన్నికలలో ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్నికలలో ఏలాంటి అవాంచనీయ సంఘటన జరగకుండా ప్రజలు. పోలీసులకు సహకరించాలని ఎమ్మిగనూరు డీఎస్పీ సీతారామయ్య, గోనెగండ్ల సీఐ రామకృష్ణయ్య కోరారు. మంగళవారం మండల పరిధిలోని బీ అగ్రహరం, బైలువ్పల, గంజహళ్లి గ్రామాలలో సెంట్రల్ ఫోర్స్, ఎస్‌ఎస్బీ, గోనెగండ్ల పోలీసుల ఆధ్వర్యంలో గ్రామంలోని పురవీధుల గుండా ప్లగ్ మార్చ్ నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందజేయాలని కోరారు. గ్రామాలలో ని ప్రజలకు తోడుగా పోలీసులు ఉన్నారని ప్రజలలో నమ్మకం కలిగించేందుకు గాను కవాతు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఏరియాడామినేషన్ ద్వార ప్రజలకు ఓటు వేసుకునే విధంగా స్వేచ్ఛ ను కలిగించుట కొరకు ఈ రోజు ఈ కార్యక్రమం నిర్వమించారమని పెర్కోన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎస్బీ అసిస్టెంట్ కమాండర్ రాకేష్ కుమార్, సిబ్బంది, పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మమ్మవ్వ రథోత్సవం

**– కుంభాలతో భక్తుల మొక్కులు – అమ్మవారికి ప్రత్యేక పూజలు**

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్** : మంత్రాలయం మండల పరిధిలోని బుధూరు గ్రామంలో మంగళవారం గోవింద నామస్మరణంలో అధ్యాత్మికతతో పరవశమైంది. గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మమ్మవ్వ రథోత్సవం గ్రామస్తులు, గ్రామ పెద్దల సహాకారంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలో అమ్మవారికి కుంకుమార్చన, ఆకుపూజ, మహామంగళహారతి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించి, పట్టువస్త్రాలు, అభరణాలతో అలంకరించారు. భక్తులు కుంభాలతో ఊరేగింపు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. అశేష జనవాహిని మధ్య మంగళ, డప్ వాయిద్యాలతో అమ్మవారిని రథోత్సవం అధిష్టించి రథోత్సవాన్ని నిర్వహించారు. ఈ రథోత్సవంలో అన్నివర్గాలకు చెందిన ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారిని దర్శించుకొన్నారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొనడంతో దేవాలయం కిటకిటలాడింది. రథోత్సవంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంత్రాలయం సిఐ ఏరిషా వలి, ఎస్.ఐ గోపినాథ్, ఎఎస్ఐ ఆనంద్‌రెడ్డి పోలీస్ బందోబస్తు నిర్వహించారు.


అమ్మవారి రథోత్సవాన్ని నిర్వహిస్తున్న భక్తులు

# కమనీయం.. శ్రీ శ్రీ ఆంజనేయస్వామి రథోత్సవం


రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** ఉగాది పర్వదినం సందర్భంగా పెద్దకడుబూరు మండల కేంద్రంలో వెలసిన శ్రీశ్రీ ఆంజనేయస్వామి రథోత్సవం మంగళవారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో అశేష భక్త జనవాహినుల మధ్య కమణీయం.. రమణీయం గాను కొనసాగింది. ముందుగా ఉదయం 8 గంటలనుంచి మధ్యాహ్నాం 1గంటవరకు స్వామి వారికి ఆకుపూజ కుంకమార్చన పంచామృతాబిషేకం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం 6గంటల ప్రాంతంలో భక్తులు స్వామి వారని దేవాలయం దగ్గరఉన్న పుష్పరథంపైవెండి ఉత్సవమూర్తినిఉంచి అక్కడ నుండి భక్తులు మేళతాళలతోను మంగళివాయుద్యాలతోను గ్రామం పురవీధుల గుండా స్థానిక రామలక్ష్మణ దేవాలయం వరకు రథాన్ని లాగి మళ్లీ యథాస్థానంలో ఉంచారు. అనంతరం భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ రథాన్ని తిలకించేందుకు గ్రామంలోని అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కలను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రమాకాంతరెడ్డి. పంపాపతిస్వామి. శరణప్ప. నరవ రాజశేఖరరెడ్డి. రాఘవ రెడ్డి. మల్లికార్జున. మీసేవా అంజినయ్య. భక్త ప్రహ్లదస్వామి. గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి


పోలీసు కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కర్నూలు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ అన్నారు. మంగళవారం నగరంలోని ఒకటవ పట్టణ మరియు 2వ పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలోని కొత్తపేట, 5రోడ్డు జంక్షన్, ఎస్‌బీఐ సర్కిల్, గాంధీనగర్, నరసింహరెడ్డి, లేబర్ కాలనీ, భగత్‌సింగ్ కాలనీ, వెంకటరమణ కాలనీలలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ప్రజలు తప్పక వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెండవ సీఐ ఇంతియాజ్‌బాష పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన వేదపండితులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్‌ను మంగళవారం వేదపండితులు కలిశారు. క్రోధి నామ సంవత్సరం ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేకు పంచాంగ శ్రవణం చేసి ఆశీర్వదించారు. అందరూ కూడా ఉగాది పచ్చడిని ఆస్వాదించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జగన్‌కు ఓటమి భయం పట్టుకుంది..

**-బీవీ జయనాగేశ్వరరెడ్డి, పంచలింగాల నాగరాజు**
**- గోనెగండ్ల మాజీ ఎంపీపీని పరామర్శించిన టీడీపీ నాయకులు**
**-ప్రతి కార్యకర్తలకు టీడీపీ అండగా ఉంటుంది.**
**-జగన్ ను సాగనంపేందుకు జనం సిద్ధమయ్యారు**
**- వైసీపీ జిమ్మిక్కులు ఎమ్మిగనూరులో చెల్లవు.**


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీవీ, పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి పంచలింగాల నాగరాజు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** సీఎం జగన్‌కు ఓటమి భయం పట్టుకుందని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే టీడీపీ అభ్యర్థి బీవీ జయనాగేశ్వరరెడ్డి, కర్నూలు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి పంచలింగాల నాగరాజు అన్నారు. మంగళవారం గోనెగండ్ల మండల పరిధిలోని గాజుల దిన్నె గ్రామంలో మాజీ ఎంపిపి హనుమంతు అనారోగ్యంతో ఉన్న విషయంను తెలుసుకొని ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే పిల్లిగుండ్ల గ్రామంలోని టీడీపీ సీనియర్ నాయకుడు ఉల్లిగడ్ల రాముడుని కూడా పరామర్శించారు. ఆరోగ్య పరస్థితి అడిగి తెలుసుకున్నారు. పిల్లిగుండ్ల గ్రామ కురువ సంఘం నాయకుడు నాగన్న, ఆయన కుమారులతో వారు ప్రత్యేక సమావేశం అయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ. ఆవినీతి ముఖ్యమంత్రిని ఇక సాగనంపేందుకు ప్రజలు సిద్ధమయ్యారని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు బీవీ జయనాగేశ్వరరెడ్డి, నాగరాజు అన్నారు. ఎమ్మిగనూరు ప్రజలను వైసీపీ నాయకులకు డబ్బుతో కొనాలని చూస్తున్నారని ఎమ్మిగనూరు ప్రజలు చాల తెలివైన వారని వైసీపీ నాయకులు చేసే జిమ్మిక్కులు ఇక్కడ చెల్లమని వారు తెలిపార టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్డిఎస్ పనులు ప్రారంబించేందుకు కృషి చేస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబు చేసే అభివృద్ధి పనులను గురించి వివరించారు. రాష్ట్రం అవినీతి మయం అయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని అన్ని రాష్ట్రల కంటే వెనక పడి పోయిందని తెలిపారు. రాష్ట్రంకు కొత్తగా పరిశ్రమలు రాక పోగ ఉన్న పరిశ్రమలు కూడా తెలంగాణ, తమిళనాడు, కర్నాకట రాష్ట్రలకు వలస పోతున్నాయ అన్నారు. ఇక 2024 ఎన్నికలలో టీడీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత మాజీ ఉపాధ్యక్షుడు రామకృష్ణ మాజీ సర్పంచ్ సంజన్న, వేణుగోపాలాచారి, ప్రభాకర్, చంద్ర, యాకోబు, నజీరాసాహెబ్, తిరుపతయ్యనాయుడు, జయపాల్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 12న వైకాపాలోకి చక్రపాణి రెడ్డి ..?

**దేవనకొండ ఇన్చార్జీగా భాధ్యతలు..**


కోట్ల హరి చక్రపాణి రెడ్డి

**దేవనకొండ మేజర్ న్యూస్ :** దేవనకొండ మాజీ జడ్పీటిసి సభ్యులు కోట్ల హరి చక్రపాణిరెడ్డి ఈ నెల 12న వైకాపాలోకి చేరుతున్నట్లు సమాచారం. 2014లో వైకాపా అభ్యర్థిగా పత్తికొండ నియోజకవర్గం నుండి పోటీ చేసి ఓడిపోవడం జరిగింది. అనంతరం 2019 అసెంబ్లీ ఎన్నికలకు ముందు బిజెపిలో చేరి ఆలూరు అభ్యర్థిగా బరిలో ఉండేందుకు నామినేషన్ కూడ వే శారు. అయితే నాటి రాజకీయ ప్రణాళికలో కోట్ల సుజాతమ్మ టిడిపిలో చేరి ఆలూరు నుండి బరిలో నిలవడంతో చక్రపాణి రెడ్డి బిజెపికి రాజీనామా చేసి తన వదినమ్మ కోట్ల సుజాతమ్మ గెలుపే ధ్యేయంగా పని చేశారు. కానీ సుజాతమ్మ నాటి వైకాపా అభ్యర్థి గుమ్మనూరు జయరాం చేతిలో ఘోర పరాభవం చవిచూశారు. అనంతరం చక్రపాణి రెడ్డి గత ఐదేళ్లుగా తన వ్యక్తిగత కారణాల చేత నేటి వరకు రాజకీయాలకు దూరంగా ఉంటూ తమ పనులు చేసుకుంటున్నారు. ప్రతి సారి చక్రపాణిరెడ్డి ఎన్నికల సమయంలో ఏ పార్టీనుండైనా పోటీ చేస్తారనే ప్రచారాలు నెలకొంటున్న సందర్భంలో ఈ ఎన్నికలలో కూడ ఆయన కాంగ్రెస్ పార్టీ నుండి ఆలూరు,లేదా డోన్ బరిలో ఉంటారని భావించారు. అయితే ప్రస్తుతం కప్పట్రాళ్ల బొజ్జమ్మ వైకాపా నుండి టిడిపిలోకి చేరడంతో వైకాపా జిల్లా పెద్దలు కోట్ల చక్రపాణి రెడ్డిని వైకాపాలోకి ఆహ్వానించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే పార్టీ పెద్దలతో సంప్రదింపులు పూర్తి కావడం జరిగిందని ఆయనను పార్టీలో చేర్చుకొని దేవనకొండ,ఆస్పరి మండలాలకు ఇన్చార్జీగా నియమిస్తున్నట్లు సమాచారం. ఈ విషయమై పార్టీ జిల్లా పెద్దలు దేవనకొండ మండల నాయకులకు వెల్లడించినట్లు జరిపినట్లు చర్చించుకుంటున్నారు. అయితే స్థానిక మండల నాయకులు చక్రపాణి రెడ్డిని దేవనకొండ మండల ఇన్చార్జీగా వ్యతిరేకించినట్లు తెలుస్తోంది. అయినా పార్టీ పెద్దలు మాత్రం స్థానిక నాయకుల పరిణామాలను పట్టికోకుండా అతి త్వరలోనే చక్రపాణి రెడ్డిని వైకాపాలో చేర్చుకోవడం ఖాయమని తెలుస్తోంది.

**పార్టీ మారే ఆలోచనలో వైకాపా నాయకులుః**

కోట్ల చక్రపాణి రెడ్డిని పార్టీలోకి తీసుకుంటే తమకు ఎటువంటి అభ్యంతరం లేదని కానీ ఆయ నకు దేవనకొండ మండల భాద్యతలు అప్పగిస్తే మేము పార్టీ మారడం ఖాయమని మండలంలోని కొన్ని గ్రామాల నేతలు జిల్లా పెద్దలకు సూచించినట్లు తెలుస్తోంది. గత కొన్నేళ్లుగా పార్టీకి సేవ చేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని ప్రస్తుతం మండలం ఎటువంటి వర్గ విభేదాలు లేకుండా ప్రశాంతంగా ఉందని కాబట్టి పెద్దలు ఒకసారి పునరాలోచించుకొని నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుందని లేదంటే మేము పార్టీ మారేందుకు కూడ సిద్ధమని హెచ్చరించినట్లు విశ్వసనీయ సమాచారం. మరి రానున రోజుల్లో ఆలూరులోని రాజకీయాలు ఏ మలుపు తిరగనున్నాయో వేచి చూడాలి.

# ఖూబ్‌సురత్ మసీదులో టీజీ భరత్ ప్రార్ధనలు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు నగరంలోని 10వవార్డు పరిధిలో ఉన్న ఖూబ్‌సురత్ మసీదులో మంగళవారం కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ ప్రార్థనలు చేశారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఆయన ముస్లిం సోదరులతో కలిసి మసీదుకు వెళ్లారు. రోజా ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లింలకు పండ్లు తినిపించారు. అనంతరం నిర్వహించిన ప్రార్థనలో ఆయన పాల్గొన్నారు. రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైందన్నారు. ముస్లిం సోదర సోదరీమణులు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి జియా, టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జహంగీర్ బాష, మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మన్సూర్‌అలీఖాన్, సీనియర్ నాయకులు మెహబూబ్‌ఖాన్, మొహమ్మద్‌ఖాన్, స్థాని నాయకులు ఇమ్రాన్, సల్మాన్, షుకూర్, జుబేర్ పాల్గొన్నారు.


ప్రార్థనల్లో పాల్గొన్న టీజీ భరత్


అమ్మవారి విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

# ఘనంగా సుంకులమ్మ ఊరేగింపు

**కర్నూలు కల్చులర్, మేజర్‌న్యూస్:** నగరంలోని ప్రకాష్‌నగర్‌లో సుంకులమ్మ అమ్మవారి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు మంగళవారం ఘనంగా నిర్వహించారు. శ్రీక్రోధి నామ సంవత్సరాన్ని పురస్కరించుకొని అమ్మవారి విగ్రహాలను న్యాయవాది శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాలనీ ప్రజలు పురవీధుల్లో ఊరేగించారు. ప్రతి ఏడాది ఉగాది సందర్భంగా అమ్మవారి విగ్రహాలను ఊరేగించడం ఆనవాయితీగా వస్తుందని కాలనీ వాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరరెడ్డి, రఘురామిరెడ్డి, సుబ్బారెడ్డి, రమేష్‌రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

సూర్య



# షడ్రుచుల సమ్మేళనమే ఉగాది



– శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

(మొదటిపేజీ తరువాయి)



కలగలిపి ఉంటాయని చెప్పడానికి ప్రతీకగా దీన్ని అందరూ సేవిస్తారు. ఆరోగ్యానికి ఇది మంచిది అంతేకాకుండా అంతర్గతంగా ఆరోగ్యం ఇమిడి ఉందని తెలుపుతారు. ప్రజలు తెల్లవారుజామునే లేచి తమ ఇళ్ళకు మామిడాకుల తోరణాలు కట్టడం, తలస్నానం చేయడం, కొత్త బట్టలు ధరించడం పిండి వంటలు చేయడంలో మునిగిపోయారు. మహిళలు భక్ష్యాలు తయారు చేసుకుని ఉగాది పండుగ ఆదిదేవత సుంకులాపరమేశ్వరీ అమ్మవారికి నైవేద్యం సమర్పించడానికి ఆలయాలు వెళ్లి కాయకర్పూరం సమర్పించారు. పట్టణంలోని బంగారు అంగళ్ళ వీధిలో వెలసిన సుంకులా`పరమేశ్వరీ మాత, శ్రీకాళికాంబ అమ్మవారిని, తెలుగుపేటలో వెలసిన శ్రీలక్ష్మి నృసింహ స్వామి ఆలయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే సంజీవనగర్ కోదండ రామాలయంలో వెలసిన శ్రీలక్ష్మి వేంకటేశ్వర స్వామికి, శ్రీసీతాసమేత రామస్వామి, శ్రీకాశీవిశాలాక్షి అమ్మవార్లకు శ్రీభగవత్ సేవా సమాజ్ నిర్వాహకులు నూతన దుస్తులను అలంకరించారు. ప్రజలు నూతన దుస్తులు ధరించి సాయంత్రం కుటుంబ సమేతంగా ఆలయాలకు వెళ్లి దర్శనం చేసుకున్నారు. అలాగే పట్టణంలోని శ్రీబసవేశ్వర స్వామి ఆలయంలో పంచాంగకర్త శశిభూషణ సిద్ధాంతి, సంజీవనగర్ రామాలయంలో కార్తీకేయ శర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం చేశారు. ఈకార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈనూతన సంవత్సరంలో తమ రాశిఫలాలను తెలుసుకున్నారు. ఏవైనా దోషాలు ఉంటే పరిహారంగా పూజలు చేయాలని పండితులు పేర్కొన్నారు.







పంచాంగ శ్రవణం చేస్తున్న కార్తీకేయ శర్మ



స్వామివార్లను దర్శించుకుంటున్న భక్తులు

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాంపుల్లయ్యయాదవ్



ప్రార్థనలు చేస్తున్న రాంపుల్లయ్యయాదవ్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని యాహుబ్‌బాష మసీదులో మాలిక్‌బాష, జాకీర్‌బాష, అబ్బాస్‌బాష ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కర్నూలు పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి లక్కీటు రాంపుల్లయ్య యాదవ్ పాల్గొన్నారు. ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లింలు కాంగ్రెస్ పార్టీ వెంటే ఉంటారన్నారు. ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఎంతో కృషి చేసిందన్నారు.

## క్రోధినామ సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



క్రోధినామ సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఐ

ఆత్మకూరు, మేజర్‌న్యూస్: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని విశ్వహిందు పరిషత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో క్రోధినామ సంవత్సర నూతన క్యాలెండర్‌ను ఎస్ఐ నారాయణ రెడ్డి ఆవిష్కరించారు. మంగళవారం విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు సుదర్శన్, భానుమూర్తి, శ్రీధర్ గుప్తా, శివరామ్, ఆవుల రెడ్డి, వినోద్‌లు క్రోధినామ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎస్ఐ చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంగ్లసంవత్సరంగా జనవరిని ప్రమాణికంగా పాటిస్తే, తెలుగువారు ఉగాదిని నూతన సంవత్సరంగా ప్రమాణీకరించడం జరుగుతుందన్నారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో క్రోధినామ సంవత్సర నూతన క్యాలెండర్‌ను తయారు చేసి ప్రజలను అందించడం జరిగిందన్నారు.

## ఘనంగా ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి ఉత్సవాలు



**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఎల్లమ్మగుట్టతాండ, రోళ్ళపాడు, రోళ్ళపాడుతాండ, జొన్నగిరి, పగిడిరాయి తదితర గ్రామాల్లో మంగళవారం ఆర్‌డీటీ(రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్) వ్యవస్థాపకుడు స్వర్గీయ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 104వ జయంతి ఉత్సవాలను ఆయా గ్రామాల్లో ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలేసి జ్యోతిని వెలిగించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు బీమానాయక్, బాబునాయక్, లూలానాయక్, అశోక్‌నాయక్, రామునాయక్, ఎస్సీ నాయకులు రోళ్ళపాడు వెంకటేష్, పగిడిరాయి దేవేంద్ర, పగిడిరాయి రామాంజి మాట్లాడుతూ స్పెయిన్ దేశం నుంచి వచ్చి కరువు సీమలో అడుగుపెట్టిన ఫాదర్ విన్సెంట్ ఫెరర్ పేద బతుకుల్లో వెలుగులు నింపారన్నారు. ఆర్‌డీటీ సంస్థ ద్వారా గ్రామాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.

## ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఉగాది పర్వదినాన్ని పరస్కరించుకొని పట్టణంతో పాటు గ్రామాల్లో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగు సంవత్సరాదిగా భావించే ఉగాదిని కులమతాలకు అతీతంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంతో పాటు గ్రామాల్లోని అన్ని ఆలయాలను మామిడితోరాణాలు, పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. అలాగే స్వామి అమ్మవార్లకు ప్రత్యేక అలంకారంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### 11 నుంచి 17 వరకు మండలంలో

## శంఖారావం, జయహో బీసీ, బీసీ డిక్లరేషన్ కార్యక్రమాలు



తిరుపాల్‌నాయుడు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** పత్తికొండ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఈ శ్యామ్‌కుమార్‌ను, కర్నూలు పార్లమెంటు అభ్యర్థి నాగరాజులను గెలిపించాలని కోరుతూ ఈ నెల 11వతదేదీ నుంచి 17వతేదీ వరకు తుగ్గలి మండలంలో శంఖారావం, జయహో బీసీ, బీసీ డిక్లరేషన్ కార్ర్యమాలను నిర్వహిస్తున్నట్లు టీడీపీ మండల కన్వీనర్ రాంపల్లి తిరుపాల్‌నాయుడు తెలిపారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఈ నెల 11వతేదీన బొందిమడుగుల, నల్లగుండ్ల గ్రామాల్లో శంఖారావం, సాయంత్రం మారెళ్ళ గ్రామంలో జయహో బీసీ, బీసీ డిక్లరేషన్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 12న జొన్నగిరి, దేశాయితాండ, చిన్నజొన్నగిరి, 13న ఉప్పర్లపల్లి, సూర్యతాండ, మీటేతాండ, బాటతాండ, సాయంత్రం పగిడిరాయి, 14న కడమకుంట్ల, రోళ్ళపాడు, రోళ్ళపాడుతాండ, ఎల్లమ్మగుట్టతాండ, 15న అమీనాబాద్, గిరిగేట్ల, సాయంత్రం తుగ్గలిలో, 16న జొన్నగిరి, కొత్తపల్లి గుడిసెలు, సాయంత్రం రాతన, 17న జాప్లతాండ, లక్ష్మితాండ, చిగుర్లగుట్టతాండ, మిద్దెతాండలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలను టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విజయవంతం చేయాలని కోరారు.

### ముస్లిం సోదరుల ఇఫ్తార్ విందులో

## పాల్గొన్న విరుపాక్షి..

**చిప్పగిరి,మేజర్ న్యూస్...** మండల కేంద్రమైన చిప్పగిరిలో ముస్లిం సోదరులు సత్తార్ హాజీ సయ్యద్ దర్గాలోఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆలూరు వైసీపీ ఇంచార్జ్ విరుపాక్షి పాల్గొని విందును స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల,మతాలకు అతీతంగా ఏర్పాటు చేసుకునే పండుగ రంజాన్ అని పవిత్ర మహమ్మద్ ప్రవక్త సూచించిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని పవిత్ర ఆరాధనాలకు, దైవ భక్తికి,క్రమ శిక్షణకు,దాతృత్వానికి రంజాన్ పండుగ ఆదర్శం అని అన్నారు. హిందూ, ముస్లింలు ఇఫ్తార్ విందులు చేసుకోవడం వల్ల ఇరువురి మధ్య స్నేహ పూరక సంభందాలు పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## బీసీవై పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మిద్దె వెంకటేశ్వర్లుయాదవ్



**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని జొన్నగిరి గ్రామానికి చెందిన మిద్దె వెంకటేశ్వర్లుయాదవ్‌ను భారత చైతన్య యువజన పార్టీ పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మంగళవారం ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడు రామచంద్రయాదవ్ ప్రకటించారు. ఈ సందర్భంగా బీసీవై పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మిద్దె వెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో తనకు పార్టీ టికెట్ ఇచ్చిన పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్‌కు రుణపడి ఉంటానన్నారు. పత్తికొండ నియోజక ప్రజలు తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. తమ పార్టీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధి కోసం పనిచేస్తుందన్నారు. నియోజకవర్గ ప్రజలు తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోరారు.

## వైభవంగా సుంకలమ్మ, రాములమ్మ అవ్వాల రథోత్సవం



సుంకలమ్మ దేవి రథోత్సవానికి హాజరైన వైసీపీ అభ్యర్థి విరుపాక్షి

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** హొళగుంద మండలంలోని పెద్దగోనేహల్ గ్రామంలో సుంకలమ్మ అవ్వ,బిజీహల్లి గ్రామంలో రాములమ్మ ఆవ్వ దేవిల రథోత్సవ కార్యాక్రమం మంగళవారం వైభవంగా జరిగాయి.కోధ్రి నామ సంవత్సవ తెలుగువారి నూతన సంవత్సర దినోత్సవం దినం రోజున ప్రతి ఏటా మాదిరిగా ఆయా గ్రామంలో దేవతల రథోత్సవ కార్యాక్రమం భక్తులు ఆంగరంగా వైభవంగా నిర్వహించారు.పెద్దగోనేహల్ గ్రామంలో సుంకలమ్మ దేవి రథోత్సవానికి ఆలూరు వైసీపీ అభ్యర్థి విరుపాక్షి హాజరై దేవతకు ప్రత్యేక పూజలు చేయించి ధైవదర్శనం చేసుకున్నారు.ఆనంతరం నాయకులు,కార్యాకర్తలతో కలిసి రథోత్సవంలో పాల్గోన్నారు.బిజీహల్లి గ్రామంలో రాములమ్మదేవి రథోత్సవం భక్తుల సమిక్షంలో వైభవంగా జరిగింది.ఆదేవిధంగా మండలంలోని భక్తులు ఉగాది పండుగను ఘనంగా నిర్వహించారు.వివిధ దేవాలయాలకు వెళ్లి పూజలు చేసి కొత్త సంవత్సరంలో అన్ని మంచి జరగాలని కోరుకున్నారు.



రాములమ్మఅవ్వ రథం

సూర్య



# కృష్ణానగర్ లో విద్యుత్ షాక్ సర్క్యూట్ విలువైన ఆస్తి నష్టం

## బాధిత కుటుంబాలను పరామర్శించిన గౌరు వెంకటరెడ్డి



**కల్లూరు మేజర్ న్యూస్ :** విద్యుత్ షాక్ సర్క్యూట్ తో కల్లూరు అర్బన్ 27 వార్డు అబ్బాస్ నగర్ రవీంద్ర స్కూల్ దగ్గర కిరాణం షాప్ మరియు ఓ ఇంట్లో విలువైన ఎలక్ట్రికల్ పరికరాలు, బంగారు ఆభరణాలు కాలిపోయాయి. సుమారు మూడు లక్షల విలువైన ఆస్థి నష్టం జరిగింది. మంగళవారం టీడీపీ సీనియర్ నాయకులు నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి గౌరు వెంకటరెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, కేతురు మధు, తదితరులు పాల్గొన్నారు.

# దేశమంతటా సగటు వర్షపాతం నమోదు అవుతుంది

## -పండిత బుట్టే వీరభద్ర దైవజ్ఞ



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** క్రోధి నామ సంవత్సరంలో దేశమంతటా సగటు వర్షపాతం నమోదవుతుందని శ్రీశైలం దేవస్థానం ఆస్థాన సిద్ధాంతి బుట్టే వీరభద్ర దైవజ్ఞ తెలిపారు. శ్రీశైలంలో పంచాంగ శ్రవణంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ ఉత్తరాదిన వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, నదులు పొంగి ప్రవహిస్తాయన్నారు.పల్లపు భూములు విశేషంగా పండుతాయన్నారు.మిర్చి,పత్తి, పొగాకు ఎరుపు ధాన్యాలకు అధిక దిగుబడి ఉంటుందని,అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయన్నారు.పారిశ్రామికరంగంలో అభివృద్ధి ఉంటుందన్నారు.ఈ సంవత్సరం క్రీడారంగం కూడా బాగుంటుందన్నారు.అంతకంటే ముందు కార్యనిర్వహణాధికారి దేవస్థానం తరుపున ఆస్థాన సిద్ధాంతి పండిత బుట్టే వీరభద్ర దైవజ్ఞ వారిని సత్కరించి పంచాంగ పఠానికి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి,నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి,దేవస్థానం కార్యనిర్వహణాధికారి పెద్దిరాజు, అర్చకులు, వేదపండితులు, పలు విభాగాల అధికారులు, పలువురు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ వళ్లేళాంభ దేవి రథోత్సవం

**కోడుమూరు మేజర్ న్యూస్:** పట్టణంలోని పందిరి నది ఒడ్డున వెలసిన చదువుల తల్లి శ్రీ వళ్లేళాంభ దేవి రథోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం రథంగ హెూమం జరుపగా వేద పండితుల మంత్ర ఉచ్చరణలతో ,మంగళ వాయిద్యాలతో శ్రీ అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని రథంపై ఆసీనులను చేశారు. సాయంకాలం రథానికి ప్రత్యేకమైన పూజలు జరిపారు. అనంతరం గొలుసులను రథానికి తగిలించడంతో పూజారులు రథానికి ప్రత్యేకమైన పూజలు జరిపి, హారతులు అందించారు. జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన భక్తులు, ప్రజలు అమ్మవారి నామస్మరాన్ని పలుకుతూ రథాన్ని ముందుకు కదిలించారు. రథోత్సవాన్ని తిలకించడానికి వచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో తమ మొక్కులను అమ్మవారికి చెల్లించుకున్నారు. శ్రీ వళ్ళేళాంభ దేవి రథోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రామీణ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. శ్రీ వళ్ళేళాంభదేవి మాత ఆలయ ప్రాంగణం భక్తులతో, ప్రజలతో కిటకిలాడింది. జిల్లాస్థాయి కబడ్డీ క్రీడాకారులను ఆదిమూలపు సతీష్ పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్, జడ్పిటిసి రఘునాథ్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ ఎద్దుల మహేశ్వర్ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రమేష్ నాయుడు, కరెంటు మల్లారెడ్డి, హర్ష యూత్ నాయకులు ప్రవీణ్ , లింగమూర్తి, ఉప సర్పంచ్ మాధులు,వర్కూరు ఈశ్వర్ రెడ్డి, విజయ సారథి, తేనేశ్వర్ రెడ్డి, కాశన్న గారి రవి, ఆలయ కమిటీ చైర్మన్ పూలవాసు, బోయ శ్రీనివాసులు, పాల్గొన్నారు.







# డా కే.వి. సుబ్బారెడ్డి కళాశాలలో ఉన్నతి 2కే24 వేడుకలు



**కల్లూరు మేజర్ న్యూస్ :** కర్నూల్ నగర శివారు దూపాడులోని కె వి ఎస్ బి, కె వి ఎస్ఐ ఎం డా కె వి సుబ్బారెడ్డి ఎం బి ఎ, ఎం సి ఎ కళాశాలలో ఉన్నతి 2 కె 24 రెండు రోజుల మేగా నేషనల్ లెవల్ మేనేజ్ మెంట్ మరియు టెక్నికల్ ఫెస్ట్ ఆరంభం మరియు ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి అని కళాశాలల ఛైర్మెన్ కే విశ్వమోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి మొదటి రోజు ముఖ్య అతిథిగా కళాశాలల వ్యవస్థాపక అధ్యక్షులు డా కే వి సుబ్బారెడ్డి హాజరై విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇలాంటి నేషనల్లెవల్ ఫెస్టలో విద్యార్థినీ విద్యార్థులు తమ ప్రజ్ఞ పాటవాలను ప్రదర్శించే అవకాశం ఉంటుందని ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇలాంటి కార్యక్రమాలను రానున్న రోజులలో మరిన్ని ఎక్కువ సంఖ్యలో నిర్వహించే కార్యచరణ రూపొందించామని కళాశాల ఛైర్మన్ కే విశ్వమోహన్ రెడ్డి తెలిపారు. తెలుగు రాష్ట్రాలు మాత్రమే కాకుండా కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలోని 24 కళాశాలల నుంచి ఎం బి ఏ, ఎం సి ఏ, బి బి ఏ, బి సి ఎ, బి కామ్, బి బి ఎం, బి టెక్, బి ఫారం బి ఎస్ సి యు జి, నాన్ పి జి విద్యార్థులు, ఆ కళాశాలల అధ్యాపక బృందాలు' పాల్గొన్నాయనీ కళాశాల ప్రిన్సిపాల్ డా ఒ రవిశంకర్ తెలిపారు. ఫార్మల్ ఈవెంట్స్ అయిన హెచ్ఆర్, ఫైనాన్స్ మార్కెటింగ్, టెక్నికల్, పేపర్ ప్రజెంటేషన్, వి వో ఏ ఎస్ డబ్ల్యూ, ఇన్ఫార్మల్ ఈవెంట్స్ మిస్టర్ మిస్సెస్ ఉన్నతి 2కె24 మిస్టర్ మిస్సెస్ సెల్ఫీ, డాన్స్ మానియా, బైక్ రేస్, వి రౌండ్ వన్ రౌండ్ 2 రౌండ్-3 లలో వారి ప్రతిభను కనబరిచినారు. .రెండవ రోజు ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా రాయలసీమ విశ్వవిద్యాలయం రెక్టార్ ప్రొఫెసర్ ఎన్ టి కే నాయక్ విచ్చేసి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు . ఇలాంటి వేదికలను నేటితరం విద్యార్థినీ విద్యార్థులు ఉపయోగించుకొని తమలోని ప్రతిభ, మేధాశక్తి, నూతన ఆవిష్కరణల దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఉన్నతి -2కె 24 కార్యక్రమ ప్రాయోజకులైన శౌర్యహాం డా సిక్యాంప్, ఆంప్లిలాన్ సోలార్, అర్క హాస్పిటల్, హెూటల్ ఇంటర్నేషనల్ ఫుడ్ వరల్డ్ జూమ్ స్టూడియో రెడ్ ఫిట్నెస్ క్లబ్ క్లినిక్స్, కర్నూలు వారిని కూడ ముఖ్యఅతిథి మరియు కళాశాలల ఛైర్మన్ కే. విశ్వమోహన్ రెడ్డి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ డా ఓ రవిశంకర్, డా హెచ్ అంజనప్ప, ప్రోగామ్ కన్వీనర్స్ దా కే రామాంజనేయులు, ఆర్ సర్వేశ్వరరెడ్డి, కో కన్వీనర్ ఆర్ రవి, ఎ సుమన్ కళ్యాణ్, అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం, వివిధ ఎం బి ఎ, ఎం సి ఎ, యు జి, పి జి కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు, సంబంధిత అధ్యాపక బృందాలు పాల్గొన్నారు.

# వైభవంగా గ్రామోత్సవం



-గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**బండిఆత్మకూరు, మేజర్న్యూస్ :** క్రోదినామ సంవత్సరం ఉగాది పండుగ పర్వదినాన బండిఆత్మకూరు మండలంలోని ఆయా గ్రామాల్లో పండుగను ప్రజలందరూ ఘనంగా జరుపుకున్నారు. బంధువుల రాకతో ప్రతి ఇంటిలో సాంప్రదాయబద్ధంగా ఉగాది పచ్చడిని తయారు చేసి బంధువులకు పంచిపెట్టారు. పెద్దదేవలాపురం గ్రామంలో ఉగాదిని పురస్కరించుకుని ప్రతి ఏటా గ్రామ పురవీధుల్లో శ్రీ లక్ష్మి వేంకట వరదరాజస్వామి ఉత్సవ విగ్రహాలను స్వామి వార్ల వాహనమైనటువంటి గరుడ్మంతునిపైన వైభవంగా మేళతాళాలు, మంగళ వాయిధ్యాల మధ్య అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలందరూ పాల్గొన్నారు.

# మాజీ మంత్రి ఫరూక్‌కు తృటిలో తప్పిన ప్రమాదం

**నంద్యాల, మేజర్న్యూస్ బ్యూరో :** నంద్యాల టీడీపీ అభ్యర్థి మాజీ మంత్రి ఫరూక్‌కు తృటిలో ప్రమాదం తప్పింది. పాణ్యం మండలం తమ్మరాజుపల్లె వద్ద ఆయన ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. జాతీయ రహదారి పై గేదేలను ఆయన కారు ఢీ కొట్టింది. బెలూన్‌లు తెరుచుకోవడంతో స్వల్ప గాయాలతో బయట పడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే ప్రత్యేక వాహనంలో ఆయనను నంద్యాలలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించడంతో అక్కడ చికిత్స పొందుతున్నారు. ప్రమాద ఘటన తెలిసిన వెంటనే టీడీపీ, వైసీపీ నేతలు ఆయనను పరామర్శించారు. ప్రస్తుతం ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు పాత్రికేయులకు తెలిపారు. వివరాల్లోకి వెళ్లితే... మాజీ మంత్రి ఫరూక్ మంగళవారం మధ్యాహ్నం నంద్యాల నుంచి హైదరాబాద్‌కు బయలుదేరారు. గురువారం రంజాన్ పండుగను



పరామర్శిస్తున్న భూమా బ్రహ్మానందరెడ్డి

కుటుంబ సభ్యులతో జరుపుకునేందుకు కారులో వెళ్ళారు. తమ్మరాజుపల్లె సమీపంలో జాతీయ రహదారిపై అకస్మాత్తుగా గేదేలు అడ్డుగా వచ్చాయి. అప్రమత్తమైన డ్రైవర్ ప్రమాదాన్ని ఊహించేలోపే గేదేలను ఢీ కొట్టాడు. ఫరూక్ సీటు బెల్ట్ వేసుకోవడంతో బెలూన్స్ తెరుచుకున్నాయి. కారు వేగంగా ప్రయాణిస్తూ ప్రమాద ఘటనతో స్వల్పంగా గాయపడ్డారు. ముక్కు నుంచి రక్తం కారడం జరిగింది. ప్రమాదం జరిగిన వెంటనే అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకుంది. ఎన్నికల ప్రచారంలో ఉన్న పాణ్యం టీడీపీ అభ్యర్థి గౌరు చరితారెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం ప్రత్యేక వాహనంలో నంద్యాల ఇంటెన్సీవ్ ట్రామా కేర్ సెంటర్‌కు తీసుకొని వచ్చారు. వైద్యులు ప్రథమ చికిత్స అందించి అత్యవసర విభాగంలో వైద్యం అందిస్తున్నారు. ప్రమాద విషయం తెలుసుకున్న పలువురు టీడీపీ, వైసీపీ నేతలు ఆయనను పరామర్శించారు. పెద్ద ఎత్తున టీడీపీ కార్యకర్తలు ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, నంద్యాల ఎంపి టీడీపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్‌రెడ్డి, డా. నౌమాన్, మల్కిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, శివనాగిరెడ్డి, వాహిద్, ఎవిఆర్ ప్రసాద్, పిపినాగిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, సలాముల్లా, మున్సిపల్‌చైర్ పర్సన్ మాబున్ని సా, పెద్ద కొట్టాల శివనాగిరెడ్డి, విజయశేఖర్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, సాయినాథ్‌రెడ్డి, కృష్ణమోహన్, గంగిశెట్టి విజయ్‌కుమార్, కొండారెడ్డి, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు పరామర్శించారు. కుటుంబ సభ్యులు ఖుద్దూస్, ఎన్ఎండి ఫిరోజ్‌తోపాటు డా. సోహెల్‌లు ఆసుపత్రి వద్ద ఉన్నారు.



నుజ్జు నుజ్జు అయిన కారు



పరామర్శిస్తున్న మల్కిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

సూర్య

బుధవారం | 10 ఏప్రిల్ 2024

## లక్ష్మీ చెన్నకేశవస్వామి పాదాలను స్పృశించిన సూర్యకిరణాలు



**మిడుతూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన మిడుతూర్‌లో వెలసిన శ్రీ లక్ష్మి కేశవ స్వామి ఆలయంలో మంగళవారం స్వామి వారి మూల విరాట్ పాదాలను సూర్య కిరణాలు స్పృశించాయి.ప్రతి ఏటా చైత్ర శుద్ధ పాడ్యమి ఉగాది పర్వ దిన సందర్భాన్ని పురస్కరించుకొని సూర్య కిరణాలు స్వామి వారి మూల విరాట్ పాదాలను స్పృశించడం ఆనవాయితీ.అయితే ఈ ఆలయం పాండవుల్లో మధ్యముడుఅర్జునుడు ముని మనవడు జనమేయ జయమహారాజు ఈ ఆలయం కట్టించాడు.గాలి గోపురం నిర్మాణం పూర్తయిన తర్వాత మొదటి సారిగా ప్రతి ఏడాది లాగే ఈ సంవత్సరం ఉగాది పర్వదినం రోజున సాయంకాలం స్వామివారి పాదాలను భానుడి కిరణాలు స్పృశించడంతో భక్తులు భక్తి పరవశానికి లోనయ్యారు. గోవింద నామస్మరణతో ఆలయం మారుమోగింది అనంతరము భక్తులుస్వామివారి కి అర్చకుడు వెంకటరామయ్య శర్మ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# నూతన విద్యుత్ స్తంభం ఏర్పాటు

**సూర్య వార్తకు స్పందించిన విద్యుత్ అధికారులు**

**నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేసిన ఆ శాఖ అధికారులు**




**కర్నూలు మేజర్ న్యూస్ :** కల్లూరు మండలం దేవనగర్ రైల్వే గేట్ సమీపంలో శిథిలావస్థకు చేరుకున్న విద్యుత్ స్తంభం స్థానంలో నూతన విద్యుత్ స్తంభాన్ని ఆ శాఖ అధికారులు మంగళవారం ఏర్పాటు చేశారు. "శిథిలావస్థలో విద్యుత్ స్తంభం" అనే శీర్షికన మంగళవారం నేటీ దినపత్రిక సూర్య దినపత్రికలో వార్త ప్రచురితమైంది. వార్తకు స్పందించిన విద్యుత్ అధికారులు వెంటనే శిథిలావస్థకు చేరుకున్న విద్యుత్ స్తంభం స్థానంలో నూతన స్తంభాన్ని ఏర్పాటు చేశారు. దీంతో దేవనగర్ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా తమ సమస్యను విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేసిన నేటీ దినపత్రిక సూర్యకు కృతజ్ఞతలు తెల్పుకుంటున్నామని అన్నారు.

# గోనెగండ్లలో ఘనంగా ప్రభోత్సవం

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన గోనెగండ్ల తో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా భక్తులు, మహిళలు ఉదయం నుంచి ఆయా గ్రామాల్లోని సీతారామదేవాలయం, సుంకులా పరమేశ్వరి, మారెమ్మంబా దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్రోధి నామ సం వత్సరం ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుతూ గ్రామ పెద్దలు దేవాలయాల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అలాగే చింతాముని నల్లారెడ్డి దేవాలయం నందు ఉదయం నుంచి భక్తులు పూజా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తులసీ అర్చన, ఆకుపూజ, మహా మంగళహరతి పల్లకి సేవ నిర్వహిచారు. సుంకులా పరమేశ్వరి, మారెమ్మంబా లకు భకులు హర్ణకుంబాలతో ఊరేగింపుగా వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో విశ్వబ్రాహ్మనులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోనెగండ్లతో పాటు గాజులదిన్నె, హెచ్ కైరవాడి, కులుమాల, వేముగోడు, పుట్టపాశం, బైలుప్పల, అగ్రహరం, అలువాల గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం గోనెగండ్లలో ఆంజనేయస్వామి దేవాలయం నుంచి ఈశ్వరదేవాలయం వరకు ప్రభోత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవ కార్యక్రమంలో కోలాటలు, పాటలు ప్రజలకు ఎంతో ఆకట్టుకున్నాయి. వీరశైవ మఠం పీఠాధిపతి శివయ్యస్వామి పల్లకోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా. కార్యదర్శి ప్రభాకర్నాయుడు, డీటీ గురురాజారావు, బాస్కర్రెడ్డి, గోవిందు, దొరబాబు, టిడిపి సాంస్కృతి విభాగం కర్నూలు పార్లమెంట్ విభాగం ప్రధాన కార్యదర్శి కౌలుట్లయ్యనాయ మాజీ వైస్ ఎంపీపీ బుడ్డప్ప, మాజీ సర్పంచ్ రంగముని, చెన్నలరాయుడు, కురాకులు సురేష్బాబు, యువకులు, గ్రామ పెద్దలు, భక్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ప్రభోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

# అహోబిలంలో ఉగాది వేడుకలు

**పీఠాధిపతికి వీడ్కోలు**



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** పుణ్యక్షేత్రమైన అహోబిల క్షేత్రంలో ఉగాది వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. పండుగను పురస్కరించుకొని ఎగువ, దిగువ అహోబిలంలో గర్భగుడిలో ఉన్న మూలవిరాట్‌కు ఉదయాన్నే నవ కలశ తిరుమంజనం జరిగింది. ఈ సందర్భంగా దిగువ అహోబిలంలో శ్రీ ప్రహ్లాద వరద స్వామి సన్నిధిలో అహోబిల మఠం 46వ పీఠాధిపతి శ్రీరంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామిల వారు పంచాంగ పుస్తకాలను శ్రీ అహోబిల నరసింహస్వామి పాదాల చెంత ఉంచి మహా మంగళ హారతి అనంతరం పంచాంగ శ్రవణాన్ని చదివి భక్తులకు విన్నపించారు.

**పీఠాధిపతికి వీడ్కోలు :** అహోబిలమఠం 46వ పీఠాధిపతి కి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలచార్యులు, అర్చక బృందం ఘనంగా వేడుకలు పలికారు. తిరుమలలో జరిగిన అన్నమాచార్య వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన ఆదివారం అహోబిల క్షేత్రం చేరుకున్నారు. మంగళవారం ఉదయం అహోబిల క్షేత్రం నుండి హైదరాబాద్ అహోబిలం మఠానికి పీఠాధిపతి స్వామి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా అర్చక బృందం వీడ్కోలు పలికారు.

# అందరూ కులమతాలకు అతీతంగా పండుగలను జరుపుకోవాలి

**- మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేశ్**



**కర్నూలుస్పోర్ట్స్,మేజర్‌న్యూస్ :** కులమతాలకు అతీతంగా పండుగలను అందరూ కలిసిమెలసి జరుపుకోవాలని రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్ అన్నారు. నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో ఉగాది పర్వదినం సందర్భంగా శ్రీ క్రోధి నామ ఉగాది సంబరాలు కన్నుల పండుగగా సాగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టీజీవెంకటేశ్ కార్యక్రమాలను జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ పండుగల్లో ఉగాదికి ప్రత్యేక స్థానమని చెప్పారు. ఉగాది వేడుకలో స్వీకరించే షడ్రుచుల ఉగాది పచ్చడి జీవిత సారాన్ని తెలియజేస్తుందని అన్నారు. కర్నూలులో కులమతాలకు అతీతంగా పండుగలు అందరూ కలిసి జరుపుకునేలా కొనసాగాలని తాను కోరుకుంటున్నానని చెప్పారు. బ్రహ్మదేవుడు సృష్టిని ఉగాదిరోజున ప్రారంభించారని అన్నారు. కర్నూలు అభివృద్ధిలో తమ కుంటుంబం ఎప్పుడూ పాలు పంచుకుంటుందని, అదే విధానాన్ని తన తనయుడు టీజీ భరత కూడా కొనసాగిస్తారని చెప్పారు. ప్రజల ఆశీస్సులు తమ కుటుంబంపై ఉండాలని, వారి ఆశీస్సులు ఎళ్లవేళలా ఉంటే, తాము మరింత అభివృద్ధికి పాటుపడతామని చెప్పారు. తమ కుమారుడు టీజీ భరత్ను ఆశీర్వదించాలని కోరారు. టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పంచాంగ శ్రవణకర్త భానుశర్మను, కర్నూలు కళాకారులు రాముడు, ఎమ్మార్ రాధిక, మనోహర్ బాబు, అరుణ, ఇబ్రహీం, కాశీంపీరా, శ్రీనివాసులును టీజీ వెంకటేశ్, బీవీ రెడ్డిలు నగదు పారితోషికాలు అందజేసి ఘనంగా సత్కరించారు. నాదస్వర బృందం శ్రీకృష్ణ సాయిలు, జితేంద్రలకు కూడా నగదు పారితోషికాల తో సత్కరించారు. ఇటీవల జాతీయ స్థాయిలో ఏడు బహుమతులు సాధించిన 'శ్రీకృష్ణ కర్ణార్జునీయం' నాటకనటీనటులకు ఘనంగా సత్కరించారు. నాటక దర్శకుడు పత్తి ఓబులయ్య చేతుల మీదుగా కళాకారులు మహ్మద్ మియా, పి.రాజారత్నం, జి.శ్రీనివాసరెడ్డి, సంగా ఆంజనేయులు, హసీనా, సి.శ్రీనివాసులు, నాటక రచయిత పల్లేటి కులశే ఖర్లను ఘనంగా సత్కరించారు. అంతకు ముందు నిర్వహించిన కవి సమ్మేళనంలో కవి ఇనాయతుల్లా ఆధ్వర్యంలో డాక్టర్ వి. పోతన్న, కల్యాణదుర్గం స్వర్ణలత, డాక్టర్ కె. చంద్రమౌళిని, కొత్తపల్లి సురేష్ గౌరెడ్డి హరిశ్చంద్రారెడ్డిలు ఉగాది కవితా గానం చేశారు. కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య, కార్యదర్శి మహ్మద్ మియా స్వాగతోపన్యాసంతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో కూచిపూడి నృత్య గురువులు కరీముల్లా, రోహిత్ల ఆధ్వర్యంలో చిన న్నారులు ప్రదర్శించిన సంప్రదాయ నృత్య కళారూపాలు సభికులను ఆకట్టుకున్నాయి.

# చంద్రబాబు పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు

**కర్నూలు టీడీపీ అభ్యర్థి టీజీ భరత్**

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే పేద ప్రజల జీవితాల్లో వెలుగులు వస్తాయని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. నగరంలోని 13వ వార్డు పరిధిలోని బంగారుపేటలో పలువురు నేతలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో ధరలు పెరిగిపోయి పేద ప్రజల బతుకులు ఛిద్రమైపోయాయని అన్నారు. చంద్రబాబు వస్తేనే ధరలు నియంత్రణలో ఉంటాయన్నారు. పేదల కోసం ఎన్నో మంచి సంక్షేమ పథకాలు ఆయన రూపొందించారని తెలిపారు. ఐదేళ్లు జాబ్ క్యాలెండర్ అంటూ ఊరించి చివరకు ఎత్తేశారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. అంతేకాకుండా వాలంటీర్లకు రూ.10 వేల గౌరవ వేతనం ఇచ్చి వాళ్ల సేవలు క్రమ పద్ధతిలో వినియోగించుకుంటామని తమ పార్టీ అధినేత చెప్పినట్లు టీజీ భరత్ చెప్పారు. ఇక కర్నూలులో పదేళ్ల నుంచి టీజీ కుటుంబం అధికారంలో లేకపోవడం వల్ల జరిగిన నష్టాన్ని నాయకులు, ప్రజలు గ్రహిస్తున్నట్లు చెప్పారు. తాను గెలిస్తేనే కర్నూలు నగరం బాగుపడుతుందని అందరూ తమ చెంత చేరుతున్నారని అన్నారు. బంగారు పేటలో నెలకొన్న సమస్యలు అన్ని తాను గెలిచిన తరువాత పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలందరూ ఆలోచించాలని తెలుగుదేశం పార్టీ గెలవకపోతే తీవ్రంగా నష్టపోవాల్సి ఉంటుందని చెప్పారు. ఎంపీ, ఎమ్మెల్యే రెండు ఓట్లు టీడీపీకి వేయాలని ఆయన కోరారు. పార్టీలో చేరిన వారిలో రూబెన్, జాన్ పాల్, సోమన్న, వినయ్, ప్రవీణ్, బాబ్యూ, సంపత్, క్రాంతి,శ్రీనివాస్ రెడ్డి, సురేష్, బూత్ ఇంఛార్జీలు, పాల్గొన్నారు.



## సాంప్రదాయబద్ధంగా ఉగాది వేడుకలు

**అవుకుమేజర్,న్యూస్ః**

శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది వేడుకలను మండలంలోని ప్రజలందరూ సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన అవుకులో గల శ్రీ భూలక్ష్మీ సమేత చెన్నకేశవస్వామి వారికి ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం సాయంత్రం వైభవంగా గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొన్నారు. ఎక్కడా ఒక్క చుక్క వాన లేకపోవడంతో సంప్రదాయబద్ధంగా చేసుకునే వేపపూత ప్రసాదానికి సంబంధించి గ్రామంలో ఎక్కడా వేపపూత లభ్యకాకపోవడంతో ప్రజలు ఉన్న వాటితోనే ఉగాది పచ్చడిని తయారు చేసుకొని ఆస్వాదించారు. గ్రామంలోని ఒక వేప చెట్టుకు కూడా పూత లేకపోవడం కొసమెరుపు.



శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి గ్రామోత్సవం